# ఆడమనసు

బెహరా ఉమామహేశ్వరరావు

పొద్దు పొడవకముందే, కుక్కి మంచం మీద నుండి లేచాడు కనకయ్య. వల భుజాన వేసుకుని తిర్రిని చేత పట్టుకుని ఆదరబాదరాగా బయలుదేరాడు.

వెంకటేశ్వరుని కోవెల ఎదురైంది. క్షణం ఆగి దణ్ణంపెట్టాడు. మరికొంత ముందుకుపోయేసరికి ఎలక్ట్రికల్ బల్బుల



వెలుతురు నడుమ కోదండరామాలయం అల్లంత దూరాన కనిపించింది. కనకయ్య ఆగాడు. "స్వామీ! నా వలనిండ సేపలు, నా తిర్రి నిండా పరిగెలు పడితే, మా నర్సమ్మ నీ గుడికొచ్చి కొబ్బరికాయ కొడతాది" మనసులో మొక్కుకుంటూ ముందుకు నడిచాడు. సరాసరి వంతెన దగ్గర సుక్కమ్మ టీ కొట్టుకి వచ్చాడు. తోటి జాలర్లు కనిపించలేదు. అప్పటికే ఆలస్యం అయిందని గ్రహించాడు.

"సుక్కమ్మా! టీ కొట్టు, మా సెడ్డ యేడిగుండాలా" అరిచాడు కనకయ్య.

"కనకయ్యా! ఏంది ఈ రోజు లేటైపోనావు." గోముగా అడిగింది సుక్కమ్మ.

"శికాకుళం ఫస్ట్ బండి యెళ్లిపోయినాదా?" విసుగ్గా అడిగాడు కనకయ్య.

"పానసేపై యెలిపోయింది గదా!" అంటూ సుక్కమ్మ టీ కలిపింది.

"యియ్యాల లేవడం లేటైంది సుక్కా! దానికితోడు సుప్పాకటి."

"నానేంజేసేది. యిందా టీ" అంటూ విసురుగా టీ అందించింది సుక్కమ్మ.

"టీ సుక్క గూడా సల్లగైపోయినాదే సుక్కా!" చివరి గుటక వేసుకుంటూ విసురుగా టీ గ్లాసు, డబ్బులు పడేసి నాగావళి వైపు పరుగుతీశాడు కనకయ్య.

"రాత్రి పట్టు యిరగనేదా! మరి పావలా కాసు పడేసిపోతన్నావు" కోపంగా కేకేసింది సుక్క.

ఆ మాటలు వింటూనే కనకయ్యకు రోషం వచ్చింది.

"అర్ని డబ్బులు ఎగేసి పారిపోతానసుకుంటున్నావా! నాయాలా!" జవాబిచ్చాడు.

"ఓ రోసం చూస్తే జాస్తే, సర్లే యెల్లు" సర్ది చెప్పింది సుక్క.

శ్రీకాకుళం రెండవ బండి చూసాడు కనకయ్య. ఆకాశం ఎర్రబడుతూంది. "ఏటో మరి యియ్యాల లేటు" తనలో తాను కస్సుమంటూ బస్సువైపు చూసాడు. వంతెన అవరివైపున బస్సు ఆపాడు. జనం గలగలమంటూ దిగారు.

"దిగండిబాబూ! అందరూ దిగండి. వంతెనకు అవతలివైపు ఆగుతుంది దిగండి" అంటూ బస్సు కండక్టరు హుకుం జారీ చేసాడు. జనం అంతా దిగనిచ్చి 'రంగ్, రంగ్' మని బార్‌మీద వాయించాడు. బస్సు కదిలింది. వంద సంవత్సరాల వంతెన. శిథిలావస్థలో వుందని వంతెన ముందు బరువులు దించి ఆవలి ఒడ్డున మరల లోడ్ చేస్తున్నారు. నిన్న కట్టిన వంతెనలు నేడు కొట్టుకుపోతున్నాయి. మనకు పూర్తి స్వాతంత్ర్యం ఉందని చెప్పకోవడానికి యిదే నిదర్శనం. బానిసతనంలో కట్టిన వంతెనలు నేటికి నిలచి, నిన్నటి మన ఘనతను చాటి చెబుతున్నాయి. బానిసత్వం మంచిదని ఎవ్వరూ చెప్పరు, అయితే బానిసరికంలో కూడా మనం చేసిన మంచి పనులలో యిదొకటి.

నిన్నటి చెడును ఎట్లా చెప్పుకుంటున్నామో, ఆవగింజంత ఒరిగిన మంచిని కూడా కాదనలేం. బస్సు ఈవరి ఒడ్డుకు చేరుకోగానే ప్రయాణికులు బస్సు ఎక్కారు. బస్సు వేగంతో దూసుకుంటూ పోయింది. "బొచ్చుసేపలాగ ఓయమ్మ ఏంది దీని యేగం?" అంటూ గొణుక్కుంటూ ఏటికి చేరాడు కనకయ్య. నదిలో వల విసిరాడు. తోటి జాలర్ల బుట్టలు అప్పటికే చేపలతో నిండిపోయాయి. కనకయ్య విసుక్కుంటూ వల విసిరాడు. ఇంతలో నర్సమ్మ వచ్చి చేరింది. "ఏంది మావా ఇంకా సేపలు సిక్కలే" అడిగింది. కనకయ్య దృష్టి అంతా వలమీద సారించాడు.

భళ్లున తెల్లవారింది. పక్షులు ఆహారంకోసం గూళ్ళనుండి రివ్వున సాగిపోతున్నాయి. రైతులు పొలాల్లో దుక్కులు దున్నుతున్నారు. చమటోడ్చిన సేద్యం బుగతోడింటికి చేరక తప్పదు. ఇన్నేళ్ళు గడిచిన నది నీరు సముద్రంలోనే చేరుతుంది. సముద్రంలా బుగతోళ్ళు నాడు నేడు ఒక్కటే! శ్రమచేసిన కూలీకి పట్టెడు మెతుకులు పరమానందాన్నిస్తున్నాయి. వల తీసి చూసాడు కనకయ్య. ఇంకేం గండుమీనలు పడ్డాయి. తిర్రిలో చిన్నచేపలు అప్పటికే నిండివున్నాయి. వలతో వడ్డుకు చేరాడు కనకయ్య. తిర్రిని వలలో చేపలతో అందుకుంది నర్సమ్మ. అప్పటికే పట్టణం చేపల వ్యాపారులు చుట్టూ చేరారు. కాకుల్లా తన్నుకు పోవాలనే చూస్తున్నారు. నర్సమ్మ భర్తకి ఇరవై అందించింది. నోటు మొలలో దాచుకుని కల్లు కొట్టుకు బంగారు పరిగెలా పరుగుతీసాడు. ఏమరుపాటు పడితే చాలు గడుసుగా బేరంచేసి కొంగల్లా చేపలు తీసుకుపోతారు పట్టణం వ్యాపారులు. నర్సమ్మ చేపలు అమ్మేసి ఇంటిముఖం పట్టింది. తోటపల్లి ఆలయం దగ్గర పప్పులు, ఉప్పులు కొనుక్కుని ఊర్లోకి వచ్చింది.

పొట్టనింపుగా తాగి తూలుతూ కనిపించాడు కనకయ్య. "రా మామా!" అబగా పిలిచింది నర్సమ్మ.

"నాయాల్ది నానూ! ..... తాగానే" తొట్రుపడుతూ అన్నాడు కనకయ్య. నర్సమ్మ, కనకయ్యను భుజంమీద ఆన్చి ఇంటికి చేర్చింది. కుక్కి నులక మంచంలో వాలాడు కనకయ్య. వలలోని బొచ్చుచేపలా వున్నాడు కనకయ్య. తాగిన మైకంలో వాగుతున్నాడు.

నరసమ్మ వంటచేసింది. కనకయ్యకు పళ్లెంలో వేసి యింత తినిపించింది. ముద్దలు తింటూనే కనకయ్య ఊగుతూ "తాగుతా! నీయవ్వా తాగుతా" పాడుతున్నాడు.

"కూర నంజుకో మావా" అంటూ కూర అందించింది నర్సమ్మ. పూనకం పట్టినట్లు కనకయ్య ఊగుతూ "తాటిసెట్టు తల్లీగాడు.....తాగినోడు మొగుడూకాదు.... ఓ గువ్వల సెన్నా" రాగాలు తీస్తున్నాడు.

నర్సమ్మ విసుగులేకుండా "ముద్ద బుక్కు మావా, కట్టంచేసినోడివి. యింతైనా తినకపోతే మిట్టపిల్లనాగ సుట్టుకుపోతావు" అంది.

కనకయ్య కూతురు బుల్లెమ్మ వచ్చింది. దానికో ముద్దతీసి ముద్దుగా తినిపించాడు.

"బుల్లీ! బుల్లే!....పిత్తపరిగెనాగ ఎగురుతావేం" ముద్దు పెట్టుకున్నాడు. కుండ మెతుకులు గుండెకెక్కాయి.

కనకయ్య చెట్టునపడిన బొండంలా నులక మంచంలో కూలాడు. గురక నిద్రలో మునిగాడు. నర్సమ్మ గిన్నెలు కడిగి కడుపు నిండా యిన్ని మెతుకులు తింది. రాత్రి ఎనిమిది దాటిన తరువాత కనకయ్యకు రిమ్మ విరిగింది. లేచి సరాసరి సారా కొట్టుకు పోయాడు. కడుపంతా సారాతో నింపాడు. రోడ్డు సర్వే చేసుకుంటూ వలలో పడ్డ బొచ్చు చేపలా నులక మంచం మీద పడ్డాడు. నర్సమ్మ బ్ర[illegible]లినా మెతుకు ముట్టలేదు. సరికదా, లే[illegible]చోలేదు. పన్నెండు వరకు కూనిరా[illegible] తీస్తునే వున్నాడు. నర్సమ్మ కూతురికి గిన్నెలో అన్నం పెట్టి, దగ్గర కూర్చుని తినిపించింది. తాను మాత్రం మెతుకుల వైపు చూడలేదు. నేలపై చాప వేసుకుని నిద్రలోకి పోయింది. ప్రక్కన బుల్లి "అమ్మా!.... అమ్మా!" అని అరచినా సర్ది పడుకోబెట్టింది.

తూర్పుదిక్కు ఎర్రబడింది. కష్టం చేసేవారికి కాలం కాదని నిండాకాశానికి తెలుసు. ఎర్రబడుతునే సూర్యుడు ఉదయించాడు. "ఓలమ్మో! తెల్లారింది" అంటూ నర్సమ్మ లేచింది. బుల్లెమ్మను లేపింది. ఇల్లంతా తుడిసింది. ఇంటి ముందు కళ్ళాపువేసి, ముగ్గుపెట్టింది.

"మావా!" అంటూ నిద్రలేపింది. కనకయ్య కదలలేదు. ఎండుచేపలా నిగిడి పడుకున్నాడు.

"ఇంకా లేవవేటి మావా!" అరిచింది. కనకయ్య మూలుగుతూ అటూ యిటూ కదిలాడు. మెల్లగా కళ్లు తెరిచాడు.

"మావాయ్! లే! లే!.... తెల్లారిపోనాది" భుజం తడుతూ మేల్కొలిపింది నర్సమ్మ.

"ఏందే రొయ్యిలాగ తయ్యి, తయ్యిలాడుతున్నావు" అంటూ మంచంమీద నుంచి శ్రమపడుతూ లేచాడు.

"అది సూస్తే అడగుంట, సంసారానికొచ్చి పదేల్లు దాటింది. నువ్వుసూడ యిలాగా యింకా అంతా బగమంతుడి

## 'ద్రౌపది' రూపా!



టి. వి. మహా భారత్ ద్వారా ద్రౌపదిగా ప్రేక్షకులకు పరిచయమైన బెంగాలీ అమ్మాయి రూపా గంగూలీ అటు బెంగాలీ చిత్రాల్లోనూ నటించకుండా, యిటు టి. వి. చిత్రాల్లోనూ నటించకుండా కేవలం ద్రౌపదిగానే మిగిలిపోయింది.

ఆమె అపార్ట్‌మెంటుకి 'జనాల' రాక విపరీతమై పోయిందట. ద్రోణాచార్యుడు (సురేంద్రపాల్), కృష్ణుడు (నితేష్ భరద్వాజ్) ఒకరోజు ఎదురు బదురుపడి సిగ్గు పడ్డారు. సిగ్గు దేనికో? మరి రూపా గంగూలీ ఈ ద్రౌపది వేషాన్ని యిలాగే కొనసాగిస్తుందో, లేక మానుకుంటుందో వేచిచూడాల్సిందే!

దయ" నిష్ఠూరంగా అంది నర్సమ్మ.

"ఎవుడి తోటపిల్లియెంకన్న దయే నంటావా?"

"ఆడుకాదు మావా ఆ శంకరయ్య దయ."

"అంటే ఆ సావుకారోడి దయ. అంతేనా!"

"అవును మావా. నువ్వా కల్లు ముచ్చోడివి. ఆ సావుకారొచ్చి నాలుగు కాసులు రేటు పెంచినాడు. లేదంటే మన బతుకు యారగట్టాం బిడ్డీలాగ కూలిపోను" అంటూ కనులనిండా నీరు నింపింది నర్సమ్మ.

"ఊరుకోయే నాయాలా! తెల్లారికి ఏడుపు ముకమెట్టుకుని ములగమార్చులాగ, తే ఆ తిర్రి, వల పట్రా."

"ఓలమ్మో! ఎంత తెల్లారిపోయి నాది" అంటూ కనకయ్య పరుగుతీసాడు. ఆ పరుగుచూస్తునే కష్టాన్ని మరిచి నర్సమ్మ చెంగు మూతికి అడ్డంగాపెట్టుకుని ముసిముసిగ నవ్వింది.

కనకయ్య ఏటి ఒడ్డుకుచేరాడు. తోటి జాలర్లు వలలతో చేపలు ఒడ్డున వేసారు. పట్టణం సాహుకార్లు కొంగల్లా సులువుగా తన్నుకుపోవడానికి బేరాసారాలు చేస్తున్నారు. హడావుడిగా కనకయ్య మొలబంటి నీటిలో దిగాడు. వల విసిరాడు. గంటలు తరబడిన పెద్దచేపలు వలలో పడలేదు. చికాకుపడుతూ గొనుక్కుంటున్నాడు. చివరి సారిగా వల విసిరాడు. కోపంతో రుసరుసలాడుతున్నాడు. మొలలోని తిర్రిలో చిన్న పరిగెలు వున్నాయి. పట్టుమని ఐదు రూపాయలు విలువలేదు. వల

## ఆడమనసు

వైపు తీక్షణంగా చూస్తున్నాడు. బరువుగా వస్తూంది. నెమ్మదిగా పట్టి, వల తీసి చూసాడు. "పెద్దబొచ్చులు.....ఓ నాయాల్ది...." సంతోషంగా ఒడ్డుకు చేరాడు. నర్సమ్మ కనిపించలేదు.

"ఒరేయ్ కనకా!" మెల్లని పిలుపు భార్య రాకకోసం చూస్తున్న కనకయ్య చెవిన పడింది. వెనక్కి తిరిగిచూసాడు.

"ఏందోయ్ సావుకారి! కొర్రమీన లాగ తెగ బలిసినావు. సేపలోల్ల సొమ్ము తెగ అచ్చొచ్చినట్టుంది" నవ్వుతూ అన్నాడు.

"ఏదైనా పెద్దసాహుకారి, పెద్దోడు. నాలాంటోడు...." అంటూ నీల్లు నమిలాడు సాహుకారు తవిటయ్య.


"పెద్ద సేపకీ.... పిత్తపరిగైనా, రొయ్యిపిల్లైనా మింగడానికి ఒకటేకదా."

"ఓర్నీ! సామెతలు తెగ పాడిచేస్తున్నావు. అయినా నాలాటోడికి మీ యావిడ సేపలు అమ్ముతుందిరా కనకా!" వేళాకోళంగా అన్నాడు తవిటయ్య.

"అంటే!!??......." ప్రశ్నార్థకంగా చూసాడు కనకయ్య.

"సూడు కనకా! శంకరయ్యలాగ నాకు తెల్ల తొక్కలేదు. ఎర్రబుర్రగా బంగారు సేపను కాను. అందుకే ఆరు మాసాలై నీ యాలి బేరం నాకు లేదు." గిల్లినట్లు చెప్పాడు తవిటయ్య.

చిన్న గాలి రేగి యిసుక కనకయ్య కంట్లో పడింది. కళ్ళు నులుపుకుంటూ "ఏటోయ్ తవిటయ్యా! నీ మాటలు!....." రోషంగా అడిగాడు కనకయ్య.




సూర్యునిచుట్టూ మబ్బులు కమ్ముతున్నాయి. "ఇంకా చెప్పలా! అయినా వాకెందుకులే ముదర మారువులా నామీద కెగురుతావు" తవిటయ్య మీసం ఎగరేస్తు అన్నాడు.

"ఆ సెప్పేదేదో సూటిగా సెప్పు" కర్కశంగా అడిగాడు కనకయ్య.

"ఊరంతా పొలుసుకంపులా కొడుతుంది. మరి నేను అచ్చ తెలుగులో చెప్పాను. తోటపిల్లికాదు. పట్నంలో కూడా దండోరా మ్రోగుతుంది" అంటూ దూరంగా వస్తున్న నర్సమ్మను చూసి బొమ్మిడం చేపలా జారుకున్నాడు తవిటయ్య.

కనకయ్య ఒడ్డునపడ్డ చేపలా గిలగిల తన్నుకుంటున్నాడు. మొలలోని బుట్ట నేలకు కొట్టాడు.

"ఏయ్ నాయాలా రా నీ పని పడతా" అంటూ పల్లు పటపట కొరికాడు కనకయ్య.

"ఇందమామా" అంటూ ఇరవై నోటు అందించింది నర్సమ్మ. నోటు చూస్తూనే కనకయ్య నీరుకారిపోయాడు. కల్లుకొట్టు గుర్తుకొచ్చింది. "ఛే నాయాలా" అంటూ నోటు లాక్కుని "తాగి నీ సంగతి తేలుస్తా" అంటూ రుసరుసలాడుతూ కదిలాడు కనకయ్య.

కనకయ్య గుండె నాగావళి వరదలా పొంగింది. కట్టలు తెంచుకున్న కోపంతో ఊగుతూవస్తున్నాడు. కొలిమిలోని చింతనిప్పుల్లా కళ్లు ఎర్రబడ్డాయి. సెగమంటకు తోడు పొగమంటలా, కల్లుతాగి పళ్ళు పటపట కొరుకుతున్నాడు. చేతిలో చెట్టుకత్తితో మండిపడుతూ ఇంటికి చేరాడు.

"ఏయ్ నరసా! నీకు సరసాలటే ఏదీ....." గట్టిగా అరిచాడు కనకయ్య.

"తలుపు తీయ్! రంకు నాయాలా! ఏడ కులుకుతున్నావటే, నీ సంగతి తేలుస్తా!" గర్జనలా కనకయ్య కంఠం మ్రోగుతూంది. ఇల్లంతా గాలించాడు. నరసమ్మ కనిపించలేదు. నులకమంచం మీద కూలబడ్డాడు.

"ఏయ్ నాయాలా రా! యీ యేల ఎంతయేలవ్వని నీ రంకు తేలుస్తానే" మండిపడుతున్నాడు కనకయ్య.

పొరిగింటి పోలమ్మ వచ్చింది. "ఔనా కనకయ్య నీకు యిట్టాంటి దుర్బుద్ధి

ఏట్రా!" అడిగింది.

"ఆ రంకుదాన్ని యెనకేసుకొస్తావేటే పోలీ?"

"నిజం నీరులాంటిదిరా. అది పల్లం వైపే ఎల్తాది. మంచిమనసులు పల్లం పోలాట్లాటివిరా, నరసమ్మ సంగతి నాకు తెలవదట్రా ! బొంగురు స్వరంతో పోలమ్మ చెప్పింది. ఆ మాటలు వింటూనే ఉవ్వెత్తున లేచిన కెరటంలా " ఏంది ముసలిముండా! నా పెళ్లాం సంగతి నాకు తెలవదా! అది కొవ్వెక్కిన రొయ్యిలా మదమెక్కి శంకరయ్యతో కులుకుతుంటే, పోలమ్మా! దాన్ని ఎనకేసుకొస్తావేటే" అరిచాడు.

"ఒరేయ్ వరిగొచ్చి మార్పుమీద పడినా, మారుపొచ్చి వరిగెమీద పడినా నట్టపోయేది వరిగేన్రా! ఆడదాని బతుకు వరిగెలాంటిద్రా. నీవు సూత్తే, తాగుము చ్చోడివి. ఎంతొచ్చినా నీ కల్లుకే చాల్దు. అదా అడది! తల దూరదంటే తలకొకడోలన్నట్టు, ఆ బుల్లిదొకటి! అయ్యో ఆ బుల్లిది తల్లిలేనిదవుద్ది. అయినా నాకెందుకులే అంతా దాని కరమం. తల్లిలేని బిడ్డ సెయ్యడానికే బెమ్మదేముడు రాసిపెట్టెన్డు" వణకిన కంఠంతో వరసపెట్టింది పోలమ్మ.

"ఇంతకీ బుల్లీ!..... ఏదే.... పోలమ్మా?"

"తల్లిని నరకేత్తా నన్ను నీకు బుల్లెందుకురా?...."

"సెప్పే పిక్కురిది ఏదే" నీరుకారి అడిగాడు కనకయ్య.

"నాను నిజం సెప్పినా నీవు యినవుకదా."

"బుల్లెక్కడే. ఆ పిక్కురిది ఏడదాగుందే?"

"అదేన్రా."

"అదే ఎక్కడ!!??"

"నీవు అనుమానం గొట్టోడివి. నాను సత్తెం సెప్పినా నీకు తలకెక్కదు కదురా!"

"ముందు సెప్పే."

"ఒరేయ్ ఆ శంకరయ్య బేరం సేసి నుండి సేపలు రేటు పెరిగిందిరా. నీవు తాగినా, ఇంట్లో బుల్లికి పాలు, నరసకు గంజినీళ్ళైనా దక్కుతున్నాయి. బుల్లికి ఏమైందో ఏటో" నొచ్చుకుంటూ అంది పోలమ్మ.

"ఓలమ్మో! నా బుల్లికి ఏమయ్యిందేటు కదా! సెప్పు పోలమ్మా సెప్పే !"


వినాయక చవితి సంచిక

24-8-'90 సంచిక

ప్రత్యేక శీర్షికలు, కథలు

ఒక క్రొత్త సీరియల్, మరికొన్ని విశేషాలు


"నన్ను సెప్పనిస్తే కదరా. నిదానంగా యింటావా?"

"ఊఁ.... ఊఁ...ఏటో సెప్పు....."

"తెల్లారికి నీ బుల్లికి కన్నుతేరని జొరం."

"ఓలమ్మో!!....."

"టీ బుక్కుడిచ్చిన దిగలేద్రా."

"ఓరయ్యో!"

"అదేదో మెదడు జబ్బట. బస్తీకి బస్సుమీద తీసుకెల్లింది నీ బుల్లినీ నరసా" గుండెల్లోని బాధను చెప్పింది. కనకయ్య కత్తి విసిరేసి పరుగుతీసాడు. 'ఎర్రబస్సు ఆపలేదు. గుణుపూరు బండి ఆగింది. కనకయ్య బ్రతిమాలాడు. కండక్టరు కనకయ్య సొదవిని సరే అన్నాడు. అదీ ప్రైవేటు బస్సు మరి!

* * * * * *

"బాబూ! శంకరయ్య నాయన్న లాటోడివి. నాబిడ్డకు....నాను బతకలేను....దాని పేణం కాపాడయ్యా...." అంటూ నరసమ్మ రోదిస్తూంది.

"అదేంటి నరసమ్మా మీ కష్టంతోనే మేము బ్రతుకున్నాం. నీ కష్టం ఒకటి మాదొకటి కాదు. నువ్వేం భయపడకు. డాక్టరుగారు ప్రాణాపాయంలేదని చెప్పారు!" అన్నాడు శంకరయ్య చాటునుండి వింటున్న కనకయ్య భోరుమన్నాడు. బరువెక్కిన కారుమబ్బులు వర్షం కురవడం ప్రారంభించాయి.

"శంకరయ్యబాబూ! నన్ను సెమింబాబూ! డబ్బుకి గడ్డితిన్న తవిటయ్య మాటలు విని......" ధారాపాతంగా కన్నీరు కారుస్తూ ఏడ్చాడు కనకయ్య.

"ముందు బుల్లిని సూడు మామా!" అంది నర్సమ్మ.

"నరసా!!...."

"అవును మామా!"

"మీ బుల్లికి ఏం ఫరవాలేదు. సకాలంలో మందు లివ్వడంవల్ల ప్రాణాపాయం దాటింది." డాక్టరు చెప్పాడు.

* * * * * *

"ఒరేయ్! తవిటయ్యా నా కొంప కూల్చడానికేన్రా! నీ అంతు సూస్తాన్రా" కత్తిపట్టుకొని తవిటయ్య మీదకు ఉరికాడు కనకయ్య.

"ఒరోయ్ కనకా! ఇదేట్రా! బాబోయ్ రక్షించండి" ప్రాణభయంతో తవిటయ్య అరిచాడు.

"గంగనాటి నా నరసకి రంకు అంటకడతావట్రా! నీ రగతం కల్లసూస్తా" అరిచాడు కనకయ్య.

"మామోయ్! అగు మామా! నాకోసం అగు మామా" అంటూ అడ్డుపడింది నరసమ్మ.

"లెగే, అడ్డులెగు. ఈడిలాంటి పీతల్ని ఏరిపారెయ్యాలి. ఈడి మక్కలు యిరగదన్నాలి" ఎగిరేడు కనకయ్య.

"నాలాంటి ఆడదే ఆడిపెల్లాం, ఈడ్ని సంపుతే దాని బతుకు వరదపాలుగాదా మామా, వదిలేమావా. ఆడికి బుద్దొచ్చివుంటాదిలే. ఇంకెప్పుడు మనజోలికి రాడులే" అంటూ ఓదార్చింది నర్సమ్మ. ఇదే అదునని తవిటయ్య పరుగుతీసాడు.

○